క్లుప్తంగా

జర్నలిస్టు కుటుంబానికి అండగా ఉంటా


చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జగదీష్‌రెడ్డి

నూతనకల్లు : అనారోగ్యంతో మృతిచెందిన జర్నలిస్టు చంద్రశేఖర్ కుటుంబానికి అండగా ఉంటానని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన బోయిళ్ల చంద్రశేఖర్ 15 సంవత్సరాలుగా ఆత్మకూర్(ఎస్)లో జర్నలిస్టుగా పని చేస్తూ ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌తో కలిసి నూతనకల్లులో చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్(ఎస్), నూతనకల్లు మండల పార్టీల అధ్యక్షులు తూడి నర్సింహారావు, మున్నా మల్లయ్యయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కొంణతం సత్యనారాయణరెడ్డి, మర్ల చంద్రారెడ్డి, బత్తుల ప్రసాద్, బత్తుల సాయులు గౌడ్, పరమేష్, చూడి లింగారెడ్డి, సురేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి గ్రామంలో అధికారి పర్యటన

తిరుమలగిరి : తాటిపాముల గ్రామంలో మెటల్ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రెయినేజీల ఏర్పాటుకు సంబంధించి పంచాయతీ రాజ్ డీఈఈ ఎల్.బాబురావు శుక్రవారం గ్రామంలో పర్యటించారు. ప్రజలు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేయగా.. మంత్రి ఆదేశాలతో గ్రామంలో పనుల కోసం అధికారులు చర్యలు చేపట్టారు. డీఈఈ వెంట కాంగ్రెస్ నాయకులు పులిమామిడి యాదగిరి, పాలబిందెల లక్ష్మయ్య, ఎర్ర యాదగిరి, నర్సింహ, బోయపల్లి కిషన్, పరశురాములు, కృష్ణయ్య ఉన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలి


ముత్యాలమ్మ గుడిలో పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

మద్దిరాల : ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముకుందాపురంలో జరుగుతున్న ముత్యాలమ్మ పండుగకు ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, నాగరికతను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్ఏ.రజాక్, మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అక్కిరెడ్డి జ్యోతి ఉపేందర్‌రెడ్డి, నర్సింగ్ కొమరయ్య, తిరుమల్‌రావు, అవిలయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

యూనిఫాం పంపిణీ

తిరుమలగిరి : అనంతరంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం యూనిఫాం పంపిణీ చేశారు. రెండవ విడతలో భాగంగా వచ్చిన యూనిఫాం పంపిణీ చేసినట్లు హెచ్ఎం సోమయ్య తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు స్కావెంజర్లను నియమించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటయ్య, వెంకటరమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

నాగారం : ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రైవేట్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రీషియన్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ ప్రేమయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు షేక్ జానిపాషా, మండల ప్రధాన కార్యదర్శి కొడాలి అవిలయ్య, కోశాధికారి మదార్, సహాయ కార్యదర్శి సురేష్, రాంబాబు, కుమార్, యాదగిరి, రాజశేఖర్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

అర్వపల్లి : బాలికలు పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలని మండల సామాజిక ఆరోగ్య అధికారి బిచ్చునాయక్ కోరారు. అర్వపల్లిలోని నాగారం కేజీబీవీలో బాలికలకు శుక్రవారం సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ ఎం డీ. శిరీన్, సూపర్‌వైజర్ లలిత, ఏఎన్ఎం జ్యోతి, సీఆర్‌టీలు, సిబ్బంది పాల్గొన్నారు.

మానవ మనుగడకు మొక్కలే ఆధారం


మద్దిరాలలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్క నాటుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్


సూర్యాపేట : 45వ వార్డులో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్, తదితరులు


సూర్యాపేట : స్వచ్ఛదనం - పచ్చదనంపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

మద్దిరాల : మానవ మనుగడకు మొక్కలే ఆధారమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అర్హులైన 33 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ముగ్గురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసి మాట్లాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణ, ఏఓ వికాస్ పాటిల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి, పచ్చిపాల సుమతీ వెంకన్న, వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తాళ్లపెల్లి సురేష్, పాక అమృతమల్లు, అశోక్‌రెడ్డి, శ్యాంరెడ్డి, అవిలయ్య, రమేష్, ఉపేందర్, కొమ్ము వెంకన్న, తీకుల సుధాకర్‌రెడ్డి, ఎల్లేష్, లింగయ్య, ఉమేష్ పాల్గొన్నారు.

సూర్యాపేట : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించి సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండాలని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్ అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 45వ వార్డులోని అంగన్‌వాడీ సెంటర్‌లో మొక్కలు నాటి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వార్డులో మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీ విజయ, అంగన్‌వాడీ టీచర్ మల్లిక, వార్డు ఇన్‌చార్జ్ భిక్షం పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని 33వ వార్డు కౌన్సిలర్ భద్రమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, వార్డు ఇన్‌చార్జ్ నాగుల వాసులు అన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ నిర్మూలన, మొక్కలు నాటడం కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ లక్ష్మీబాయి, జవాన్ ఉపేందర్, అంగన్‌వాడీ టీచర్ నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి కోరారు. శుక్రవారం 13వ వార్డులో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పి.సరిత, లక్ష్మణ్, రమేష్, రమ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

ఆత్మకూర్ (ఎస్) : పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులకు దూరంగా ఉండొచ్చని కందగట్ల పల్లె దవాఖానా వైద్యాధికారి బి.వీరేంద్రనాథ్ అన్నారు. శుక్రవారం కందగట్ల గ్రామంలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. వీధుల్లో నీళ్లు నిలిచిన చోట బ్లీచింగ్ పౌడర్ చల్లి, ఆయిల్ బాల్స్ వేశారు. దోమల మందు పిచికారీ చేశారు. పచ్చదనం, పరిశుభ్రతపై ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి ధారాసింగ్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, రవీందర్, కృష్ణారెడ్డి, ఏఎన్ఎం అరుణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ప్రతి శుక్రవారం ప్రజలు పొడిదినంగా పాటించాలని కొమ్మాల గ్రామ ప్రత్యేక అధికారి బిచ్చు నాయక్ కోరారు. కొమ్మాల గ్రామంలో శుక్రవారం పొడి దినంగా పాటించారు. ఈ సందర్భంగా నిలువ ఉన్న నీటిని తొలగించారు. వనమహోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నారాయణమూర్తి, వైద్య సిబ్బంది సరస్వతి, వశిత, ఎం.శ్రీనివాస్, ఊర్మిళ, కవిత, రోజ, వీఓఏ యాదమ్మ పాల్గొన్నారు.

గ్రామాలను పచ్చదనంతో నింపుదాం

పెన్‌పహాడ్ : గ్రామాల్లో మొక్కలు నాటి పచ్చదనంతో కళకళలాడే విధంగా చేద్దామని మండల ప్రత్యేక అధికారి రాములు అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సింగారెడ్డిపాలెం, మాచారం గ్రామాలను ఆయన సందర్శించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఏపీఓ రవి, ఏపీఎం అజయ్‌నాయక్, పంచాయతీ కార్యదర్శులు అఖిల్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


తిరుమలగిరిలో పారిశుద్ధ్య పనులు చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి


ఆత్మకూర్(ఎస్) : కందగట్లలో రోడ్డుపై నిలిచిన నీటిలో ఆయిల్ బాల్స్ వేస్తున్న సిబ్బంది



అర్వపల్లి : కొమ్మాలలో మొక్క నాటుతున్న అధికారులు, తదితరులు


పెన్‌పహాడ్ : సింగారెడ్డిపాలెంలో మొక్క నాటుతున్న మండల ప్రత్యేక అధికారి, తదితరులు

గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భానుపురి : గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎలుగురి గోవిందు, మడ్డి అంజిబాబు అన్నారు. శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని సంఘం కార్యాలయంలో వారు మాట్లాడారు. పది నెలల్లో 45 మంది గీత కార్మికులు ప్రమాదానికి గురయ్యారని, 10 మంది మృతిచెందారని తెలిపారు. ఇటీవల కోదాడ మండలం ముకుందాపురంలో గీత కార్మికుడు ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ప్రమాదాల నివారణకు సేఫ్టీ కిట్లు అందించాలని కోరారు.

సూర్యాపేట వాసికి మొనాద్ విశ్వ విద్యాలయం డాక్టరేట్


సునీత

భానుపురి : సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పులి సునీతకు ఉత్తరప్రదేశ్‌లోని మొనాద్ విశ్వ విద్యాలయం డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. పులి సునీత నల్లగొండలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్ర అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తోంది. ఎక్స్‌ప్లోరింగ్ ది ఎథనోమెడిసినల్ విస్డమ్ ఆఫ్ ఫోర్ ట్రైబల్ కమ్యూనిటీస్ అనే అంశంపై డాక్టర్ దేవేంద్రకుమార్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు డాక్టరేట్ అందుకుంది. సునీతకు డాక్టరేట్ రావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

రెవెన్యూ అధికారుల సర్వే

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల పరిధిలోని అనంతారం గ్రామంలో పేదల ఇళ్ల కోసం కేటాయించిన 73 సర్వే నంబర్‌లోని 2.6గుంటల భూమి ఆక్రమణకు గురవుతుందని గ్రామానికి చెందిన మామిడి అంబేద్కర్ గతంలో సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజావాణిలో ఫిర్యాదు అందజేశారు. దీంతో కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు శుక్రవారం గ్రామంలోని ఇళ్ల స్థలాల భూమిని పరిశీలించారు. ఆర్ఐ రంజిత్‌రెడ్డి, సర్వేయర్ భాస్కర్, ఫిర్యాదుదారుడు మామిడి అంబేద్కర్ సమక్షంలో సర్వే నిర్వహించారు. భూమికి హద్దురాళ్లు పాతినట్లు అధికారులు తెలిపారు. ఇళ్ల స్థలాల భూమి ఎలాంటి ఆక్రమణ జరగలేదని తహసీల్దార్ లాలు పేర్కొన్నారు.

ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు


పూజల్లో పాల్గొన్న భక్తులు

భానుపురి : శ్రావణమాసం మొదటి శుక్రవారం పురస్కరించుకొని శ్రీసంతోషిమాత ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకుడు ఇరువంటి శివరామకృష్ణ శర్మ తెల్లవారు జామునే శ్రీసంతోషిమాతకు అభిషేకం నిర్వహించారు. భక్తులు సమర్పించిన పట్టు వస్త్రాలతో అలంకరించి కుంకుమార్చనలు చేశారు. అమ్మవారి సన్నిధిలోని శ్రీచక్రమునకు పూజలు చేసి, సంతోషి మాత ఉద్యాపన వ్రతం నిర్వహించారు. అమ్మవారికి వడిబియ్యం పోశారు. శ్రావణమాసం మొదటి శుక్రవారం కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. వైభవలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు నూక వెంకటేశం గుప్త, కోశాధికారి పాలవరపు రామమూర్తి, కమిటీ సభ్యులు కొత్త మల్లికార్జున్, సోమ శ్రీశైలం, యమా వెంకటేశ్వర్లు, దేవరశెట్టి సోమయ్య, బెలిదే అశోక్, బ్రహ్మయ్య, పాపిరెడ్డి, పద్మ, గాయం శ్రీదేవి, రత్నమాల, సహాయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ, దరురి కృష్ణమాచార్యులు, జగదీశ్వరి కనకరత్నం పాల్గొన్నారు.

విధుల బహిష్కరణ

చివ్వెంల : జనగామాలో న్యాయవాద దంపతులపై దాడిని నిరసిస్తూ శుక్రవారం మూడవ రోజు సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డపుకు మల్లయ్య, సీనియర్ న్యాయవాదులు జటంగి వెంకటేశ్వర్లు యాదవ్, పిట్టల వెంకటేశ్వర్లు, టీకులపల్లి శ్రీనివాస్‌రావు, సోమేశ్వర్‌రావు, దాసరి వెంకటేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష తులసి పూజ


పూజలకు హాజరైన భక్తులు

భానుపురి : శ్రీ బదరీ నారాయణ స్వామి తిరునక్షత్రం పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారికి శుక్రవారం లక్ష తులసి దళాలతో, సహస్రనామాలతో అర్చనలు నిర్వహించారు. ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు బృందం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆండాళ్ గోష్ఠి మహిళా భక్త బృందం ఆధ్వర్యంలో మంగళ నిరాజనాలు పలికారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరెడ్డి, అర్చకులు సంకర్షణచార్యులు, శ్రీహరిచార్యులు, ఫణి కుమార్ ఆచార్యులు, ఆండాళ్ గోష్ఠి భక్త బృందం పాల్గొన్నారు.

నేడు మహా యాగం..

సుదర్శన జయంతిని పురస్కరించుకొని శనివారం శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో సుదర్శన మహా యాగం నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు.

• వైభవంగా తీజ్ సంబురం


తీజ్ వేడుకల్లో పాల్గొన్న గిరిజనులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెంతండాలో గిరిజనులు శుక్రవారం తీజ్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన యువతులు గోధుమనార బుట్టలను తలపై పెట్టుకొని ఊరేగింపుగా దేవాలయం వద్దకు చేరుకున్నారు. ఆటాపాటలతో సందడి చేశారు. అనంతరం బావులలో గోధుమనారు బుట్టలకు జలాభిషేకం గావించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమావత్ పీరమ్మ, తండాపెద్దలు శీనయ్య, రమావత్ లాలునాయక్, శంకర్, భీముడు, రమేష్, రాము, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

తుంగతుర్తి : మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి ప్లాంటేషన్ డ్రైవ్‌లో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండా రాజు, కాంగ్రెస్ నాయకులు ఉప్పుల రాంబాబు, చింతకుంట్ల వెంకన్న పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

అర్వపల్లి : తిరుమలగిరికి ప్రభుత్వ జూనియర్ కాలేజీని మంజూరు చేయించడాన్ని హర్షిస్తూ అర్వపల్లిలో మందుల సామేల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు ఊట్కూరి రవీందర్, బైరబోయిన మహరాజు, దాసరి సోమయ్య, బింగి కృష్ణమూర్తి, రింగు బాలయ్య, శతకోటి విష్ణు, అక్కులు, పంది యాదగిరి, శ్రీను పాల్గొన్నారు.

ఉద్యోగులకు సన్మానం

ఆత్మకూర్ (ఎస్) : ప్రభుత్వ ఉద్యోగులకు, అధికారులకు బదిలీలు సహజమని, ఎక్కడ పనిచేసినా ప్రజల మన్ననలు పొందాలని ప్రధానోపాధ్యాయుడు శ్రావణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి బదిలీపై వెళ్లిన ధరావత్ సీవిని శుక్రవారం ఘనంగా సన్మానించారు.

బదిలీపై వెళ్తున్న ఏఎస్ఐకు..

పెన్‌పహాడ్ : బదిలీపై వెళ్లిన ఏఎస్ఐ వెంకటరత్నంకు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రవీందర్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఏఎస్ఐని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాములు, హెడ్‌కానిస్టేబుల్ మురళీధర్‌రెడ్డి, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

కేసీఆర్ కుటుంబ స్వలాభం కోసమే ధరణి

• ఎమ్మెల్యే మందుల సామేల్


నూతనకల్ : లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్ : కేసీఆర్ కుటుంబ స్వలాభం కోసమే ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చారని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో పాల్గొని మాట్లాడారు. ధరణి పోర్టల్ నిజమైన రైతులకు కాకుండా దళారీలకు న్యాయం జరిగే విధంగా పనిచేసిందని ఆయన ఆరోపించారు. ప్రతి రైతు భూ సమస్యలను పరిష్కరించాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 2024 ఆర్ఓఆర్ నూతన చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. దీని ద్వారా భూ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా 60మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి. బాలు, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగ జయసుధసుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు, ఎంపీడీఓ సునీత, మండల వైద్యాధికారి అశ్రితారెడ్డి, సీహెచ్ఓ శరణ్‌నాయక్, ఆర్ఐ ప్రసాద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

అర్వపల్లి : సీఎం సహాయ నిధి పేదలకు వరంలాంటిదని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. అర్వపల్లిలో శుక్రవారం లచ్చిరాంతండాకు చెందిన జి. బిచ్చాకు రూ.60 వేల సీఎం సహాయ నిధి చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మోరపాక సత్యం, గుడిపల్లి మధుకర్‌రెడ్డి, శిగ నసీర్‌గౌడ్, బైరబోయిన మహరాజు, సైదులు, రామలింగయ్య, అలువాల వెంకటస్వామి, కనుకు శ్రీనివాస్, సీహెచ్. విద్యాసాగర్, ఉదయ్, నర్సింగ వెంకటేశ్వర్లు, బింగి కృష్ణమూర్తి, మామిడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

తిరుమలగిరి : గుండెపూరి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గుండెబోయిన యాదయ్య ఇటీవల మరణించారు. దీంతో బాధిత కుటుంబాన్ని శుక్రవారం ఎమ్మెల్యే మందుల సామేల్ పరామర్శించారు. అనంతరం యాదయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నరేష్, పాలకుర్తి రాజయ్య, జమ్మిలాల్, వీరేష్, సుధాకర్, వంశీ, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నాగారం : నాగారం మండల పరిధిలోని పస్తాల గ్రామానికి చెందిన బొజ్జ చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ శుక్రవారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకన్న, వేణు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

పుల్లయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

• సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు


మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

నూతనకల్ : నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు పోరాడిన బిక్కి పుల్లయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. చిల్పకుంట్లలో గురువారం మృతి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు బిక్కి పుల్లయ్య అంతిమయాత్రలో వారు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన సంతాప సభలో మాట్లాడారు. చిల్పకుంట్ల గ్రామం కమ్యూనిస్టులకు పుట్టిన ఇల్లు అని అన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ.. గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించిన పుల్లయ్య సేవలు మరువలేనివని తెలిపారు. అంతిమయాత్రలో కళాకారులు పాడిన విప్లవ గేయాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, కందాల శంకర్‌రెడ్డి, ఎంపీ రమణ, నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపెల్లి సైదులు, కోట గోపి, ములకలపల్లి రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం


ఆదివాసీల వేషధారణలో ఉన్న విద్యార్థులు

తిరుమలగిరి : తిరుమలగిరి మండల పరిధిలోని ప్రభుత్వ గిరిజన బాలుర వసతిగృహం, బాలికల వసతి గృహంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు మాట్లాడారు. ఆదివాసీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ఆదివాసీ చట్టాలను సవరించాలని అన్నారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులు ఆదివాసీల వేషధారణతో అలరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ లింగయ్య, సాయిరాం, ఉపాధ్యాయుడు దామల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

క్విట్ ఇండియా స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం


ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు

భానుపురి : క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందామని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్లు మల్లు నాగార్జున రెడ్డి, మందారి డేవిడ్ కుమార్ అన్నారు. ఎస్‌కేఎం పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక పాలన కొనసాగిస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకుడు దంతాల రాంబాబు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, సీఐటీయూ సీనియర్ నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, జిల్లపల్లి నరసింహారావు, వేల్పుల వెంకన్న, కునుకుంట్ల సైదులు, వల్లపు దాసు సాయికుమార్, భరత్, కోడి ఎల్లయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

తిరుమలగిరి : మండల పరిధిలోని తాటిపాముల గ్రామానికి చెందిన దసగాని అంజమ్మకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.25వేల చెక్కును శుక్రవారం కాంగ్రెస్ నాయకుడు కోలా రమేష్ గౌడ్ ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసు బయన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు దాతల చేయూత

తిరుమలగిరి : తొండ గ్రామ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గంట రవీందర్ రూ.25,000 విలువైన టీషర్టులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం శాంతయ్య, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రాజు, సైదులు పాల్గొన్నారు.

టీషర్టుల పంపిణీ

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం విద్యార్థులకు మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, బండ్లగూడ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ గంట రవీందర్ సుమారు రూ.40 వేల విలువ చేసే టీషర్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బి.బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్‌ల అందజేత

నూతనకల్ : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు శుక్రవారం పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య, బదిలీపై వెళ్లిన నకిరేకంటి వెంకన్న, కె. శ్రీదేవి, రామాచారి పాల్గొన్నారు.